క్లుప్తంగా

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్‌పేట ఉప సర్పంచ్ కర్రె పరమేష్‌తో పాటు 30 మంది బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య సమక్షంలో ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, వైస్ ఎంపీపీ భాషబోయిన పద్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, గ్రామ శాఖ అధ్యక్షుడు కప్పె శ్రీశైలం, ఎఫ్‌ఎస్‌సీఎస్ డైరెక్టర్ తాల్లపెల్లి స్వామి, సూదగాని భాస్కర్, బండారి శ్రీశైలం పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేయాలని యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు ఎండీ అవైస్‌చిస్తీ అన్నారు. ఆదివారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో హాత్ జోడో, బూత్ జోడో డోర్ టూ డోర్ కంపెనీగ్ పట్టణంలోని కిసాన్ నగర్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో వెలిమినేటి సురేష్, సుధాకర్, రాజు, శ్రీలత, ఉపేందర్ పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎఫ్ జిల్లా కమిటీ ఎన్నిక

భువనగిరిటౌన్ : మాదిగ లాయర్స్ ఫేడరేషన్ (ఎంఎల్‌ఎఫ్) జిల్లా కమిటీని ఆదివారం భువనగిరిలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. జాతీయ అధ్యక్షుడు వెంకటరత్నం, రాష్ట్ర అధ్యక్షుడు వీరేశంల సమక్షంలో కమిటీ నియామకం జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా డప్పు వీరస్వామి, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు కృష్ణ, అధికార ప్రతినిధిగా గ్యాదెపాక శంకర్, సహాయ కార్యదర్శి ఏ.జంగయ్య, కోశాధికారిగా మొగులయ్య, మహిళా ప్రతినిధిగా ఎర్ర రేణుకతో పాటు తొమ్మిది మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యుడు, ప్రభుత్వ న్యాయవాది బైరపాక జయాకర్, బార్ కౌన్సిల్ అధ్యక్షుడు అంజయ్య, స్వామి, సిద్దిరాములు, పోశెట్టి, శంకరయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల కమిటీ..

తుర్కపల్లి: కాంగ్రెస్ మండల నూతన కమిటీని ఆదివారం కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బోరెడ్డి జ్యోతిఅయోధ్యరెడ్డి అధ్యక్షతన ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా మోతీరాంతండా సర్పంచ్ బానోత్ బిచ్చునాయక్, ఉపాధ్యక్షులుగా చాడ భాస్కర్‌రెడ్డి, బొత్త రాములు, దొంకెన వెంకటేశ్‌యాదవ్, మన్నెంపు తిరుపతిరెడ్డి, పనగట్ల సుదర్శన్‌గౌడ్, ధానవత్ భాస్కర్ నాయక్. కార్యదర్శులుగా దొమ్మాట బాబు, కోట జాహంగీర్, పిడుగు రమేశ్, గురు శ్రీశైలం యాదవ్, రాజారాంనాయక్, గుంటి మల్లేశ్‌యాదవ్, శివనాయక్, అరిగే మహిపాల్, సురేందర్‌నాయక్, సహాయ కార్యదర్శులు కూరెళ్ల బాలకృష్ణ, ఆకుల శేఖర్, బండారి యాదగిరి, ఐలేష్‌యాదవ్. అధికార ప్రతినిధిగా కోట సురేశ్, సహాయ కార్యదర్శులు ఓర్సు బిక్షపతి, మడిగె వెంకటస్వామి, గడ్డమీది యాదగిరి, కొండ బాలక్రిష్ణ, సురేశ్ నాయక్, సోషల్ మీడియా కన్వీనర్లు బండారి శ్రీనివాస్, వల్లపు రమేశ్, శ్రీకాంత్‌నాయక్, నల్ల బాలకృష్ణ, కోర్ కమిటీ, సమన్వయ కమిటీ చైర్మన్‌గా ఎలగల రాజయ్యతో పాటు 35 మంది సభ్యులను ఎన్నుకున్నారు.

బీజేపీ టికెట్ కోసం పలువురు దరఖాస్తు


దరఖాస్తు అందజేస్తున్న పాశం భాస్కర్

భువనగిరి : భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టికెట్ ఆశిస్తూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాష్కర్, వేముల అశోక్, భువనగిరి శ్రీనివాస్‌నేత ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేశారు. వారి వెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాం సుందర్‌రావు, పట్టణ కమిటీ అధ్యక్షుడు ఉమా శంకర్‌రావు, జనగాం నర్సింహ చారి తదితరులు ఉన్నారు. అలాగే పట్టణానికి చెందిన మైనార్టీ మోర్చా నాయకుడు ఎండీ మహమూద్ బహదూర్ దరఖాస్తు చేసుకున్నారు.

మోత్కూరు : తుంగతుర్తి నియోజకవర్గం నుంచి టికెట్ ఆశిస్తూ ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు అందజేశారు. ఆయన వెంట బయ్యని రాజు, వేల్పుల బంగారు స్వామి, చిర్రబోయిన హన్మంతు, సోమన్న, కూరాకుల వెంకన్న, రాము యాదవ్, నర్సింగ్, పగిల్ల శంకర్, రమేష్, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టికెట్ ఆశిస్తూ ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ హైదరాబాద్‌లోని నాంపల్లిలో బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు.

సత్యనారాయణరెడ్డికి నివాళి

మోత్కూరు : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతల సత్యనారాయణరెడ్డి జయంతి వేడుకలను ఆదివారం మున్సిపల్ పరిధిలోని బుజిలాపురంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మినర్సింహరెడ్డి , సత్యనారాయణరెడ్డి సతీమణి చింతల అరుణ, కూతురు శ్వేత, ఎస్.ఎస్.చారి, మాజీ సర్పంచ్ చేతరాశి అంజయ్య, బీసు మత్స్యగిరి పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు ఘన నివాళి


భువనగిరి : చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


రామన్నపేట : ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లింగయ్య

భువనగిరి : పట్టణంలో బీఆర్‌ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్య, పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు ఇట్టబోయిన గోపాల్, రత్నపురం పద్మ, రమేష్, శ్రీనివాస్, కృష్ణ, గంగాధర్, శ్యామ్, నవీన్ పాల్గొన్నారు.

13వ వార్డులో..

పట్టణంలోని రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీసతీష్, రత్నపురం కృష్ణ, సత్యనారాయణ, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో ..

భువనగిరిటౌన్ : జిల్లా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు జడల అమరేందర్ గౌడ్ ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఏవీ.కిరణ్ కుమార్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

రజక సంఘం ఆధ్వర్యంలో..

భువనగిరిటౌన్ : చాకలి ఐలమ్మ వర్ధంతిని రజక సంఘం ఆధ్వర్యంలో అమ్మఒడి అనాథాశ్రమంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, రజక సంఘం రాష్ట్ర నాయకుడు చల్లగురుగుల రఘుబాబు హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రంగాశ్యాం, పద్మ, సాయి సిద్దార్థ, అద్వీదాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : తెలంగాణ వీరవనిత, సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకుసాగాలని, ఆమె ఆశయ సాధనకు కృషి చేయాలని ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, కక్కిరేణి గ్రామంలో నిర్వహించిన ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీలు కన్నెబోయిన జ్యోతీబలరాం, సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు పిట్ట కృష్టారెడ్డి, కోళ్ల స్వామి, ఎంపీటీసీ వేమవరపు సుధీర్‌బాబు, రజకవృత్తిదారుల సంఘం జిల్లా మండలఅధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య, కొండూరు శంకర్, బండెల రాములు, పోచబోయిన మల్లేశం,బద్దుల రమేష్, ఆవుల నరేందర్, శ్రీధర్, నోముల శంకర్, మామిండ్ల అశోక్, ఉడతల శ్రీనివాస్, బొలుగుల క్రిష్ణ, బాలగోని గణేష్, జడల శాంతికుమార్, వంగాల సంపత్, నాజర్, శంకరయ్య పాల్గొన్నారు.


చౌటుప్పల్ : చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. బీఆర్‌ఎస్, బీజేపీ, సీపీఎం పార్టీల నాయకులు స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి వేర్వేరుగా పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, పంతంగి సర్పంచ్ బాతరాజు సత్యం, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, బీఆర్‌ఎస్ మున్సిపల్, మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిర్కటి నిరంజన్‌గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు ఊడుగు వెంకటేశం, సీపీఎం పట్టణ కార్యదర్శి బండారు నర్సింహ, కౌన్సిలర్లు ఎండీ.బాబాషరీఫ్, లక్ష్మణ్, బాలరాజు, మల్లేషం, యాదగిరి, అచ్చయ్య, రాజయ్య, యాదయ్య, నర్సింహ, బాలకృష్ణ, జంగయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి అయిలమ్మ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న అమర వీరుల స్థూపం వద్ద చాకలి ఐలమ్మ చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య, బీజేపీ జిల్లా కోశాధికారి కాధూరి అచ్చయ్య, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్, గ్రంధాపాలకులు రుకోధర్, హేమేందర్‌గౌడ్, బొమ్మగాని రాజమణి, లింగం, శ్రీనివాస్, బొజ్జ సాంబేష్,


యాదగిరిగుట్ట : చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

బందారపు భిక్షపతి, ఆంజనేయులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను మండలంలోని మాసాయిపేట గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బండకింది క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఎంపీటీసీ దాచపల్లి రాజు, ఎట్టు తిరుమలేష్, నాయకులు పుల్లంగారి సిద్దయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మీసాల శేఖర్, సిర్పంగి స్వామి, ఎలిమినేటి సత్యనారాయన,కంకల కిష్టయ్య,యాదగిరి, ప్రవీణ్ కుమార్, మీసాల కృష్ణ, గంధ మల్ల శ్రీనివాసు, ఐతరాజు రాజు అశోకు,గంధ మల్ల చిన్న ముత్యాలు, పోతరాజు జగదీష్,స్వామి, సత్తయ్య సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి

మోత్కూరు : చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రజక సంఘం ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు నోముల రమేష్, నిలిగొండ మత్స్యగిరి, అంబటి విజయ్‌కుమార్, ఎర్రబెల్లి యాదయ్య, బీసు యాదయ్య, కె.జనార్ధన్, అంజయ్య, మురళి, రాజు, రజక సంఘం అధ్యక్షుడు కూసంపల్లి నర్సయ్య, కార్యదర్శి బొడ్డుపల్లి లక్ష్మయ్య, నాయకులు ఎలిమినేటి సంతు, ఉప్పలయ్య, సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.


మోత్కూరు : ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

సంస్థాన్ నారాయణపురం: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మర్యాల గ్రామంలో ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు తూంకుంట గణేష్, మధు, గణేష్, కేశ నాగులు, రాము లక్ష్మణ్, భాస్కర్, అనిల్, సంజు, రాములు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండీ షర్ఫొద్దిన్, సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు, కమిటీ సభ్యులు సత్యనారాయణ, ప్రకాష్, పల్లెర్ల యాదయ్య పాల్గొన్నారు.


వలిగొండ : చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రజకసంఘం నాయకులు


బొమ్మలరామారం : చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


యాదగిరిగుట్ట రూరల్: రజక సంఘం ఆధ్వర్యంలో..


గుండాల : ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న సీపీఎం నాయకులు

ప్రజలకు సత్వర సేవలు అందించడమే లక్ష్యం


పీఆర్ సబ్ డివిజన్ కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

మోత్కూరు : ప్రజలకు సత్వర సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మోత్కూరు మండల కేంద్రంలో మండల పరిషత్ పాత భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, అడ్డగూడూరు, ఆత్మకూరు(ఎం) మండలాల ఎంపీపీలు దర్శనాల అంజయ్య, తండ మంగమ్మ, ఆత్మకూరు(ఎం) జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహ రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి, ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, పంచాయతీరాజ్ డీఈఈ హేమంత్‌కుమార్, ఏఈలు టి.శ్రీనివాస్, బుక్యా సునీత, సిబ్బంది రఘుపాల్‌రెడ్డి, భిక్షపతి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు మేఘారెడ్డి, కె.యాకూబ్‌రెడ్డి, చిప్పలపల్లి మహేంద్రనాథ్, మండల అధ్యక్షుడు పి.రమేష్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు కొండా సోమల్లు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రాంపాక నాగయ్య, మధు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

మోత్కూరు : మండలంలోని పనకబండ, రాగిబావి గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో గురజాల వీరస్వామి, లోతుకుంట ఎల్లయ్య, లోతుకుంట నాగమ్మ, భట్టు మహేష్, గురజాల ఎలేందర్, రాంపాక రాములు, రాజు, గణేష్, నరేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, టి.మేఘారెడ్డి, కె.యాకూబ్‌రెడ్డి, విష్ణుమూర్తి, సర్పంచ్‌లు బత్తిని తిరుమలేష్, రాంపాక నాగయ్య పాల్గొన్నారు.

జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరం

మోత్కూరు : దేశంలో జమిలి ఎన్నికలు తీసుకొచ్చే కేంద్ర ప్రభుత్వ యోచన ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరమని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. ఆదివారం మోత్కూరులో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జమిలి ఎన్నికలతో నియంతృత్వ, పాశవిక వ్యవస్థ ఏర్పడే అవకాశం ఉందన్నారు. సమైక్య స్ఫూర్తికి విఘాతం కలుగుతుందన్నారు. సమావేశంలో సీపీఎం నాయకులు దడిపల్లి ప్రభాకర్, సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, చంద్రయ్య, సైదులు ఉన్నారు.

వాసుదేవరావు మృతికి సంతాపం

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన సీనియర్ అడ్వకేట్, దాచారం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం వంశ పారపర్య ధర్మకర్త అక్కెనపల్లి వాసుదేవరావు గుండెపోటుతో మృతి చెందారు. ఆదివారం భువనగిరిలోని ఆయన స్వగృహంలో వాసుదేవరావు మృత దేహాన్ని ఏపీ ఐడీసీ మాజీ డైరెక్టర్, మాజీ సర్పంచ్ కంచర్ల యాదగిరిరెడ్డి, నాయకులు ఎలుగు సోమయ్యలు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఆశీర్వదించండి


చౌటుప్పల్ : బురద రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నేరవేస్తానని వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని 20వ వార్డు పరిధిలోని పలు కాలనీల్లో ఆదివారం ఆయన పర్యటించారు. స్థానికులతో కలిసి మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొనే ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, కౌన్సిలర్లు ఎండీ.బాబాషరీఫ్, గోపగోని లక్ష్మణ్, బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిర్కటి నిరంజన్‌గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, గ్రంథాలయ, షాదీఖానా చైర్మన్లు ఊడుగు మల్లేష్, ఎండీ ఖలీల్, నాయకులు డిల్లీ మాధవరెడ్డి, వీరమళ్ల వెంకటేశం, బొడిగె బాలకృష్ణ, తడక కిరణ్, కాసుగు శేఖర్, చింతల మహిపాల్‌రెడ్డి, ఎండీ.చోటేభాయ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : రామన్నపేట అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం మండలంలోని కక్కిరేణి గ్రామంలో రూ. 10 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మించ తలపెట్టిన సీసీరోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాధాధ్యాన్ని సుసాధ్యం చేయడంలో సీఎంను మించిన నాయకుడు లేడన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన ప్రతీపథకాన్ని ప్రారంభంలో ప్రతిపక్షాలు అపహాస్యం చేశాయన్నారు. ప్రతీపథకం విజయవంతం కావడంతో జీర్ణించుకోలేక పోతున్నాయని ఆరోపించారు. రైతుబంధు, ఆసరా పెన్షన్లు దళితబంధు పథకాలు రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతాయన్నారు. ప్రజలకోసం పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, సర్పంచ్ పిట్ట క్రిష్టారెడ్డి, ఎంపీటీసీ వేమవరపు సుధీర్‌బాబు, బీఆర్‌ఎస్ మండల ప్రధానకార్యదర్శి పోచబోయిన మల్లేశం, గుండు రమేష్, ముక్కాముల శ్రీను, ముద్రబోయిన శ్రీశైలం, బాసాని స్వామి, నల్ల సత్యనారాయణ, భాషబోయిన భిక్షం, కిన్నెర మహేష్,బోడ సైదులు, మేడబోయిన సత్యనారాయణ, చిల్ల సురేష్, సింగారం శ్రీను, నవీన్, వేముల స్వామి, నడిగోటి రమేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

గుండాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 2001–2002 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీధర్, ప్రసాద్, శ్రీను, సోమిరెడ్డి, రాజు, ప్రభాకర్, మల్లేష్, అరవింద్, మంజుల, రేణుక, మహేశ్వరి పాల్గొన్నారు.

ఊరూరా బోనాల మహోత్సవం

జిల్లా వ్యాప్తంగా బోనాల పండుగను ఆదివారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. బోనం కుండలో అమ్మవారికి నైవేద్యం వండి పూజలు చేశారు. అనంతరం మేళతాళాలు, శివసత్తుల పూనకాల నడుమ మహిళలు బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా అమ్మవారి ఆలయాలకు వెళ్లారు. బోనం కుండలోని నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


రామన్నపేట : నీర్నెములలో బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు


వలిగొండ : బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు


తుర్కపల్లిలో..


చౌటుప్పల్ : ముత్యాలమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు


రాజాపేట : బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు


సంస్థాన్‌నారాయణపురం : గుజ్జలో..


కొత్తగూడెంలో ..

ఐక్య ఉద్యమాలు చేయాలి

సంస్థాన్ నారాయణపురం: కార్మికుల హక్కుల కోసం ఐక్య ఉద్యమాలు చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. సీఐటీయూ– చెన్నగిరి లక్ష్మీనర్సింహ స్వామి ఆటో ట్రాలీ యూనియన్ సమావేశం ఆదివారం జరిగింది. యూనియన్ అధ్యక్షుడు వడ్డేపల్లి రాములు సీఐటీయూ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో నాయకులు మారయ్య, రాచకొండ కృష్ణ, నర్సయ్య, నర్సింహ, భిక్షం, యాదగిరి, నాను, గోపాల్, సతీష్, రాజు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు విరాళం

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు ఎన్నారై తుమ్మల శ్రీకాంత్‌రెడ్డి రూ. 1లక్ష విరాళాన్ని ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కోరె శివాజీ, సభ్యులు తవిటి వెంకటేశ్వర్లు, మొలుగూరి రాజు, తొండల అనిల్‌కుమార్, కోరె మహేష్, నాతి వినయ్, మహేష్, లోడి మణికంఠ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం అందజేత

గుండాల : మండలంలోని మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన పాలడుగు ఆగమల్లయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పీఎస్‌ఆర్ చారిట్రబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆ సంస్థ చైర్మన్ పంగ సతీష్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి రూ.6 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కేమిడి రవి కుమార్, సోమన్న, నవీన్, నర్సయ్య, తిరుపతి, శి వ, నరేష్, సతీష్, మహేష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

మోత్కూరు : పట్టణానికి చెందిన ముక్కెర్ల మంజుల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆమెతో చదువుకున్న నల్లగొండ డీవీఎం కళాశాల మిత్రులు సైదులు, కరుణాకర్, సురేందర్‌లు ఆదివారం మంజుల కూతురు చదువు కోసం రూ.45 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

బీబీనగర్: మండలంలోని రహీమ్‌ఖాన్‌గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మంచాల కోటేష్, పంజాల చంద్రయ్యగౌడ్‌లు మృతి చెందారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు పచ్చమట్ల శివరాజ్‌గౌడ్ ఆదివారం మృతుల కుటుంబాలను పరామర్శించి రూ. 10వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. అలాగే రుద్రవెల్లి గ్రామంలో నూతనంగా ఎన్నుకున్న గౌడ సంఘం కమిటీతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌గౌడ్, మక్తాల శ్రీను, వెంకటేష్, రాజు, శ్రీను, ఎల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 18నుంచి 22 వరకు జరుగనున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని అఖిల పక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం భువనగిరి పట్టణంలోని రహదారి బంగ్లాలో అఖిల పక్ష పార్టీల నాయకులతో రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశం నాయకులు దుబ్బ రామకృష్ణ మాదిగ,భట్టు రామచంద్రయ్య, నల్ల చంద్రస్వామి,మంద శంకర్, దర్గా యి హరిప్రసాద్, అతహార్, బర్రె నరేష్ , ఇటుకల దేవేందర్,బూడిది జానీ, దర్గాయి దేవేందర్, మనోజ్, భాను పాల్గొన్నారు .